1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

సోమవారం | మే 20, 2024 | www.navatelangana.com

మెకానిక్ ఆపరేషన్ కు ఆర్థిక సాయం



నవతెలంగాణ -రాజాపూర్

బాలనగర్ మండలంలో శ్రీ వినాయకా బైక్ షాప్ లో పని చేసే అబ్బాయి శ్రీకాంత్ కి సడన్గా అపెండెక్స్ ఆపరేషన్ జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మెకానిక్ యూనియన్ సంఘం తమకు తోచినంతగా డబ్బులు కలెక్ట్ చేసి యూనియన్ తరపు నుండి 5000/రూ ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రమేష్ నాయక్. రాజు.శ్రీరాములు.కుమార్.వెంకటేష్, ప్రజా సంఘాల నాయకులు,గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయికి అభిషేకం



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండలంలో గత 30 సంవత్సరాల నుంచి బొడ్రాయి పండుగ నిర్వహించకపోతే గత సంవత్సరం మే నెలలో గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి తిరుపతి గ్రామ పెద్దలు బొడ్రాయి పండుగను ఘనంగా నిర్వహించారు.బొడ్రాయి నిర్వహించి ఏడాది కావడంతో మళ్లీ బొడ్రాయికి పాలాభిషేకం చేశారు. దీంతో బాలానగర్ అమ్మపల్లి గ్రామ ప్రజలు ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు.ఈ పండుగ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ మండల నాయకుడు గుమ్మల్ల వెంకటేశ్వర్ రెడ్డి ,దత్తాత్రేయ గ్రామ పెద్దలు టీఆర్ఎస్,బీజేపీ .కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు బొడ్రాయి పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారుమహిళలు బొడ్రాయికి పాలాభిషేకం అనంతరం అమ్మవారికి బోనాలు తిప్పుకున్నారు.

ప్రాచీన క్రీడ కర్రసాములో ప్రతిభచాటాలి

- 26 ఏళ్లుగా ఉచిత కరాటే శిక్షణ శిబిరం అభినందనీయం
- రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్
- కింగ్ షోటోకాన్ వేసవి సిలంబమ్ శిక్షణా శిబిరాన్ని ప్రారంభించిన కొత్వాల్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ప్రాచీనమైన క్రీడ కర్రసాములో విద్యార్థులు ప్రతిభచాటాలని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ రోడ్డు స్కూల్ ఆవరణలో కింగ్ షోటోకాన్ కరాటేడూ ఇండియా ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ ఆధ్వర్యంలో వేసవి కరాటే శిబిరంలో భాగంగా ఆదివారం విద్యార్థులకు సిలంబమ్ (కర్రసాము) లో ప్రత్యేక శిక్షణ అందజేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కొత్వాల్ శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొత్వాల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు పాల్గొనాలని కోరారు. కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల శారీరకంగా, మానసికంగా ధృడంగా ఉండవచ్చని అన్నారు. కింగ్ షోటోకాన్ ఆధ్వర్యంలో గత 26 ఏళ్ల నుంచి వేసవి ఉచిత కరాటే శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్న జహంగీర్ పాషా ఖాద్రిని అభినందించారు. ఇలాంటి శిక్షణా శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కింగ్ షోటోకాన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రఫీక్ పటేల్, వైస్ చైర్మన్ చెన్న వీరయ్య, పాటర్న్ లక్ష్మణ్ మాట్లాడుతూ కింగ్ షోటో కాన్ విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ కరాటే పోటీల్లో పాల్గొనీ పతకాలు సాధిస్తున్నట్లు తెలిపారు. వేసవి శిక్షణలో భాగంగా ప్రతి ఆదివారం వివిధ అంశాల్లో శిక్షణ అందజేసినట్లు తెలిపారు అనంతరం కొత్వాల్ ను ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మహమ్మద్ అబ్దుల్ రషీద్ ముస్తాక్, కింగ్ షోటోకాన్ క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ, వైస్ చైర్మన్ చెన్న వీరయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రఫీక్ పటేల్, ప్యాట్రన్ లక్ష్మణ్, కోశాధికారి తిరుపతయ్య, బాలు మహేందర్ నాయక్, ఎస్ఎస్ యూవి జిల్లా అధ్యక్షులు అవేజ్ అహ్మద్, అక్బర్, జాకీర్, సీనియర్ కరాటే విద్యార్థులు నేహా ఫాతిమా, అర్ష జమీల్, తౌహీద్, చాంద్ పాషా, నవీన్, సాయి ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

– విద్యార్థులకు సిలంబమ్ లో ప్రత్యేక శిక్షణ

నిజామాబాద్కు చెందిన సిలంబమ్ తెలంగాణ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పన్నెరు శ్రీనివాస్ విద్యార్థులకు కర్రసాములో ప్రత్యేక శిక్షణ అందజేశారు. బేసిక్ తోపాటు ఇతర అంశాల్లో శిక్షణ ఇచ్చారు. 150కిపైగా విద్యార్థులు కర్రసాము శిక్షణా శిబిరంలో పాల్గొన్నారు.



పాలమూరులో..ఏం జరిగింది ?

- బీఆర్ఎస్ ఎందుకు వెనకబడింది
- డిపాజిట్ రాని బీజేపీ గెలిచేనా ?
- మొదటి నుంచి వచ్చిన అనుమానమే నిజమయ్యింది
- నాగర్‌కర్నూల్‌లో కాంగ్రెస్, బీజేపీ, పాలమూరులో బీజేపీ కాంగ్రెస్ మధ్యనే పోటీ ఉందటున్న రాజకీయ విశ్లేషకులు



మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో పాలమూరులో ఏం జరిగింది. మూడో స్థానంలో ఉన్న బీజేపీ గెలుపు స్థాయికి ఎలా వచ్చింది.ఎన్నికలు వారం రోజులు ఉండగా బీఆర్ఎస్ అస్త్రసన్యాసం ఎందుకు చేసింది. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ లాంటి మాజీ ఐపీఎస్‌లు బీఆర్ఎస్ ఉచ్చులో ఎలా చిక్కారు. ఈ ప్రశ్నలన్నిటీ ఒకే ఒక జవాబు బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు సార్వత్రిక ఎన్నికల్లో ఒక అవగహనకు వచ్చాయని రుజువయ్యింది. మొదటి నుండి త్రిముఖ పోటీ అని రాజకీయ విశ్లేషకులు భావించారు. అనుకోకుండా బీజేపీ తన జూలు విదిలించింది. బీజేపీ,బీఆర్ఎస్ కుదుర్చుకున్న ఒప్పందం వల్లనే బీఆర్ఎస్ రహస్యంగా బీజేపీకి మద్ధతు ఇచ్చిందన్న విమర్శలు వస్తున్నాయి.

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రెండు పార్లమెంటు నియోజకవర్గాలు ఉన్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ పడిన తర్వాత మహబూబ్‌నగర్‌లో బీజేపీ మూడో స్థానంలో ఉంది. కాంగ్రెస్ ప్రారంబం నుండి మొదటి స్థానంలోనే దూసుకపోయింది. ఇక్కడ బీఆర్ఎస్, బీజేపీ కుదుర్చుకున్న ఒప్పందంలో బాగంగా బీఆర్ఎస్ నుండి ఎటువంటి ప్రజాదరణ లేని మన్నె శ్రీనివాస్‌రెడ్డికి ఎంపీగా అవకాశం ఇచ్చారు. ఇక్కడి నుంచి మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పోటీ పడినా... తిరిగి మన్నె శ్రీనివాస్‌రెడ్డికే అవకాశం ఇచ్చారు.బీజేపీ నుంచి డీకే అరుణను నిలబెట్టారు. కాంగ్రెస్ నుంచి చల్లా వంశీచంద్‌రెడ్డి బరిలో ఉండి మొదటి నుంచి ప్రచారం లో ఉన్నారు. బీఆర్ఎస్ బీజేపీ ఒప్పందం వల్ల బీఆర్ఎస్ వారు బీజేపీకి రహస్య ఒప్పందం కుదుర్చుకున్నారు.మాజీ ఎమ్మెల్యేలు కార్యకర్తలు సైతం మన స్ఫూర్తిగా బీఆర్ఎస్ గెలుపుకోసం కృషి చేయలేదని,చేయకపోగా బీజేపీకి ఓటేయాలని రహస్యంగా చెప్పినట్లుగా తెలుస్తోంది.ఎన్ని కుట్రలు చేసినా..లౌకిక ప్రజాస్వామిక శక్తులు అంతా ఒకటై చల్లా వంశీచంద్‌రెడ్డి గెలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.

నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో సైతం బీఆర్ఎస్ మోడోస్థానానికి పరిమితం చేశారు. ఇక్కడి నుంచి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బీఆర్ఎస్ నుంచి బరిలో నిలిచారు. ఐపీఎస్ స్థాయి నుండి వచ్చిన వక్తిని గెలిపించాల్సిన క్యాడర్ బీజేపీ వైపు చూసింది తప్ప ఆర్ఎస్ గెలుపుకోసం కృషి చేయలేదనే విమర్శలున్నాయి. కాంగ్రెస్ నుంచి మాజీ ఎంపి మల్లు రవి నిలబడ్డారు.ఇతనికి మొదటి నుండి ప్రచారంలో దూసుక పోతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది చేతులు ఎత్తేసిన బీఆర్ఎస్ కార్యకర్తలు బీజేపీ గెలుపుకోసం కృషి చేసినట్లుగా ప్రచారం జరుగుతోంది. గ్రామీణ స్థాయిలో బీఆర్ఎస్‌కు మంచి ఓటు బ్యాంకు ఉన్నా...ఉనికిని కాపాడుకోలేకపోయిందని సమాచారం. ముఖ్యంగా బీఆర్ఎస్ జాతీయ నాయకుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకే ఇక్కడ బీజేపీ గెలుపుకోసం బీఆర్ఎస్ శ్రేణులు కృషి చేశారనే విమర్శలు వస్తున్నాయి.

ఆదర్శప్రాయుడు సుందరయ్య



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

దేశంలో కార్మిక కర్షక ఉద్యమములు జీవితాంతం పాల్గొని ఆదర్శ జీవితం గడిపిన పుచ్చలపల్లి సుందరయ్య ఆదర్శ ప్రాయుడని రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఓబెద్దుల కొత్వాల్ అన్నారు. ఆదివారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య బాలకృష్ణయ్య గౌడ్ వర్థంతి సభలో నల్లవెల్లి కురుమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. బాలకృష్ణయ్య గౌడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందించారు. ఈ సభలో రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్ల కొత్వాల్ మాట్లాడుతూ దేశంలోనే ఆదర్శప్రాయమైన జీవితం సమాజానికి అంకితం చేసిన పుచ్చలపల్లి సుందరయ్య ధన్యజీవి అని కొని యాడారు. ప్రత్యేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరా టానికి నాయకత్వం వహించి స్వయంగా పోరాటంలో పాల్గొన్న మహా నేతని కొనియాడారు. అనంతరం ప్రముఖ అభ్యుదయ వేత్త పబ్లిక్ ప్రాసిక్యూటర్ బేక్యం జనార్దన్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మొదటి ప్రధాన కార్యదర్శిగాను,మొదటి ప్రత్యక్ష నాయకుడుగాను భారతదేశానికి సేవలందించిన ధన్యజీవి పుచ్చలపల్లి సుందరయ్యని కొనియాడారు. ప్రత్యేకంగా దక్షిణ భారతదేశంలో పార్టీ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ జలాల విషయంలోనూ సమగ్ర భూ పంపిణీ విషయంలోనూ ఆంధ్రప్రదేశ్లో ప్రజారాజ్యం అనే నినాదంతో 17 ఏళ్ల పాటు ప్రజాప్రతినిధి అనేక సేవలు చేసిన మహాయోధుడన్నారు. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో అమ్రాబాద్ అడవుల్లోనూ ఆయన స్వయంగా దళాలను కలుసుకున్న మహానేతని గుర్తుచేశారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు, జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ ,జిల్లా సీనియర్ నాయకులు ఆర్ రామ్ రెడ్డి లు మాట్లాడుతూ బాలకృష్ణయ్య గౌడ్ జిల్లాలో చేసిన అనేక పోరాటాలు ఉద్యమాలు చేశాన్నారు. జిల్లాలో అధికార పక్షాన్ని నిలేసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు.ఆయన పేరిట బాలకృష్ణయ్య గౌడ్ ట్రస్ట్ పేరుతో రెగ్యులర్గా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పేదల నివసించే బస్తీల్లో సాంఘిక సంక్షేమ కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు బాలబాలికలకు క్రీడల్లో ప్రోత్సహించడం మహిళలకు కుట్టు మిషన్ .తదితర కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ట్రస్ట్‌కు అందరి సహకారం ఇవ్వాలని వారు కోరారు. ఇందులో సీపీఐ(ఎం) టౌన్ కార్యదర్శి చంద్రకాంత్, రాజ్ కుమార్, భరత్ మహిళా సంఘం నాయకురాలు పద్మ, సుశీల,బాలమణి, జగ్జీవన్ నగర్ కాలనీ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్,వివిధ పార్టీల నాయకులు వెంకట్ రాములు, ప్రజా సంఘాల నాయకులు , తదితరులు పాల్గొన్నారు.







అధ్వానంగా రోడ్లు

- అధ్వానంగా రంగారెడ్డి పల్లి
- గడిసింగాపూర్ రోడ్డు
- ఇకనైనా మారదా పరిస్థితి..
- అడుగుకో..మడుగు
- అవస్థలు పడుతున్న... ప్రజలు
- పట్టించుకోని ప్రజా ప్రతినిధులు..
- రోడ్డుపై ప్రయాణం నరకయాతన



నవతెలంగాణ-గండీడ్

మండలంలోని రంగారెడ్డిపల్లి-గడిసింగాపూర్ రోడ్డు రంగారెడ్డి పల్లి నుండి చెలిమిల్ల గేటు వరకు 7 కిలోమీటర్ల మేర అడుగడుగునా అడుగు లోతు గుంతలు పడిన రోడ్లతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఏళ్లుగా సమస్య పరిష్కారం కావడం లేదని వాపోతున్నారు. అధికారులకు ప్రజాప్రతినిధులకు చెప్పిన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా పరిస్థితి తయారైందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇక వర్షాకాలంలో రోడ్లపై ఉన్న గుంతల్లో నీరు నిలిచి చెరువులను తలపిస్తున్నాయి. తరచూ వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. కొత్త రోడ్లకు నిధులు మంజూరు చేయాలని లేకపోతే కనీసం గుంతలైన పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు.ప్రభుత్వాలు మారిన రోడ్డు దుస్థితి మారడం లేదని ప్రయాణికులు విమర్శిస్తున్నారు.అంతర్గత పంచాయతీరాజ్ రోడ్ అయిన చెలిమిల్ల నుండి జిన్నారం తాండ వరకు బీటీ రోడ్డు మంజూరైన కంకర వేసి వదిలేయడంతో నిత్యం మండల కేంద్రానికి వందలాది మంది ప్రయాణికులు విద్యా, వ్యాపార,వైద్య వివిధ అవసరాల నిమిత్తం వెళ్లాలంటే తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నామన్నారు. ఇకనైనా ఈ రోడ్డుపై ఉన్నతాధికారులు దృష్టి సారించి,రోడ్డును మరమ్మత్తులు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రోడ్డుపై ప్రయాణం నరకయాతన



ఎప్పుడో వేసిన రోడ్డు కావడంతో అప్పుడప్పుడు వర్షాలు రావడంతో తారు ఊడి పోయి, కంకర తేలి, గుంతలు ఏర్పడ్డాయి., ఎండా కాలం ఈ రోడ్డుమీద ఎలాగోలా ప్రయా ణించామని ఇక వర్షా కాలం వస్తే రోడ్డుమీద గుంతల లో నీరు నిల్వ ఉండడంతో ఎక్కడ మంచిగా ఉందో,ఎక్కడ గుంత ఉందో తెలియక వాహ నాలు ఆ గుంతలలో పడుతూ, ప్రమాదాలకు గురవు తున్నాం.

జక్కులపల్లి ,ఎంపీటీసీ వెంకట్‌రామిరెడ్డి

ఎలక్షన్ కోడ్ ముగియగానే పనులు ప్రారంభిస్తాం..

ఎలక్షన్ కోడ్ ముగియ గానే రోడ్డు మరమ్మతులు ప్రారంభి స్తాం. టెండర్ పూర్త యిందని 6.7 కిలోమీటర్ గాను ఒక కోటి 33 లక్షలు మంజూరు అయ్యా యని తెలిపారు.

ఆర్అండ్‌బీ

ఏఈ ప్రశాంత్ రెడ్డి.గండీడ్ మండలం





ప్రైవేటు బడి అంతులేని దోపిడీ

- ఇష్ట రాజ్యాంగ వసూళ్లు
- నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు
- కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం

ప్రవేట్ పాఠశాల దోపిడి అడ్డు, అదుపు లేకుండా పోతుంది.జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాల వరకు బ్రాంచీ ఏర్పాటు చేసి తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి దోపిడీ చేసేందుకు సమయం అవుతున్నారు.మూతపడ్డ స్థానిక పాఠశాల గుర్తింపును కొనుగోలు చేసి కార్పొరేట్ పాఠశాలల పేరుతో దోపిడీకి తెగబడుతున్నారు. జూన్ సమీపిస్తుంటే విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు సిద్ధమవుతుంటే, తల్లిదండ్రులు ఫీజులను తలచుకొని భయపడుతున్నారు. ఏటేటా 10 నుండి 30శాతం ఫీజులు పెంచుతూ నిలువు దోపిడీ చేస్తున్నారు. ప్రవేట్, కార్పొరేట్ యజమానులను నియంత్రించవలసిన ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నది. పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలు యూనిఫామ్ షు, టై ,బస్ ఫీజుల పేరుతో భారీగా వసూలు చేస్తుండడంతో తల్లిదండ్రులు తరచుగా ఆందోళన చేస్తున్నారు. అయినా తమ చిన్నారుల భవిష్యత్తు కోసం తప్పని పరిస్థితులలో కార్పొరేట్ దోపిడికి బలవుతున్నారు.



నవతెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లాలో ప్రవేట్ పాఠశాలలతో పాటు పేరుగాంచిన శ్రీ చైతన్య నారాయణ శాంతినికేతన్ మొదలగు కార్పొరేట్ పాఠశాల బ్రాంచీలు మండల స్థాయి వరకు విస్తరిస్తూ ఉన్నాయి. తల్లిదండ్రులకు ఇంగ్లీష్ మీడియం పై ప్రేమతో ఇదే అదునుగా చేసుకొని ప్రైవేటు యజమాన్యాలు ఫీజుల పేరుతో దోపిడీకి తెగబడుతున్నాయి.మొత్తం విద్యార్థుల సంఖ్య ప్రభుత్వ పాఠశాల కన్నా ప్రైవేట్ లో చదువుతున్న వారి సంఖ్యని అధికంగా ఉంటున్నది. జూన్ వస్తుంది అంటే ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు అప్పులు చేయక తప్పడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రీ నర్సరీ మొదలుకొని పదవ తరగతి వరకు రకరకాల పేర్లతో విద్యార్థులకు మంచి బోధన చెబుతామంటూ విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠాలు చెబుతున్నారు. మన ప్రజాస్వామ్య దేశంలో అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలు ఐదు సంవత్సరాలకు ఒకసారి రాజకీయ నాయకులు చేసి ఓట్లు అడుగుతారు కానీ ప్రైవేటు యజమాను ప్రతి ఏడాది ఏప్రిల్ మే 2 నెలల పాటు ప్రతి ఇంటి డోర్ తట్టి వారి కుటుంబంలోని మొత్తం వివరాలు సేకరిస్తూ తమ పాఠశాల యొక్క గొప్పతనాన్ని ప్రచారం చేస్తున్నారు. మారుమూల గ్రామాలకు కూడా నేడు ప్రైవేటు పాఠశాల బస్సులు నడుస్తున్నాయి అంటే విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఇంగ్లీష్ విద్యపై ఎంత ప్రేమ ఉందో తెలిసిపోతుంది. ఇప్పటివరకు ఫీజులపై ప్రభుత్వాలు అధ్యయనం చేసింది లేదు నిర్దిష్టంగా గ్రామీణ ప్రాంతాలలో పట్టణ ప్రాంతాలు తల్లిదండ్రుల ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకొని ఫీజులు నిర్ణయించింది లేదు. ఐదవ తరగతి వరకు ప్రైవేట్ విద్యాసంస్థలలో వారి సొంత సిలబస్ సొంత పుస్తకాలు తోనే విద్యా బోధన జరుగుతుంది. ఎల్కేజీ చదివే విద్యార్థి పుస్తకాల బరువు 10 నుండి 15 కేజీల బరువు ఉంటుంది 10000 పైగా పుస్తకాల ఖరీదు ఉంటుంది. అదనంగా యూనిఫామ్ టై బెల్టు షడ స్కూల్ ఫీజులు తడిసి మోపెడ్ అవుతున్నాయని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జూన్ మాసంలో విద్యార్థి సంఘాలు పత్రికల ప్రకటన కోసం ఒక్కసారి బందు ఆందోళన చేసి వదిలేస్తున్నారు. ఇప్పటికే కార్పొరేట్ పాఠశాలల యజమానులు పిఆర్ఓ లని ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులను ఆదాయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి అడ్మిషన్లు చేయించుకుంటున్న సంఘటన కోకోకోలం గా జిల్లాలో జరుగుతున్నాయి. జిల్లా కేంద్రంలోని తక్షశిల పాఠశాలలో శ్రీ చైతన్య బ్రాంచ్ పెట్టి నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు భారీ ఎత్తున ఫీజులు వసూలు చేస్తున్న జిల్లా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదు. గత ఏడాదిగా ఆ పాఠశాల పై అనేక ఆరోపణలు వచ్చిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని పలువురు చర్చించుకుంటున్నారు. ఫీజులపై ప్రభుత్వం కమిటీలు వేసి నివేదిక తెప్పించుకోకుండా కాలాపన చేస్తూ ప్రైవేటు పాఠశాలల దోపిడీకి ప్రత్యక్షంగాను పరీక్షంగానో సహకరిస్తుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. భారీ ఎత్తున ఫీజులు వసూలు చేసిన అందులో పనిచేస్తున్న అధ్యాపక బృందానికి చాలీచాలని వేతనాలు ఇస్తూ శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు. విద్య అందరి హక్కు ఒక నాటి మాట,,, విద్య కొందరి సొంతం నేడు డబ్బున్నోళ్ల మాట, ఈ ప్రచార సాంప్రదాయాల మధ్య మధ్యతరగతి పేద కుటుంబాలు నలిగి అప్పుల పాలు అవుతున్నారు. ఇప్పటికైనా కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తూ అవసరమైతే ఇంగ్లీష్ విద్యను కూడా ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేయాలని చాలామంది తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రైవేటు విద్యాసంస్థలలో సమగ్ర అధ్యయనం చేసి ప్రాంతాలవారీగా ఫీజులు నియంత్రించాలని అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి చట్టం ప్రకారం వేతలనాలు నిర్ణయించాలని పలు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

నవతెలంగాణ

వనపర్తి

సోమవారం | మే 20, 2024 | www.navatelangana.com

పాఠశాలలు తెరిచేలోపు పనులు పూర్తి చేయాలి : డీఈవో



నవతెలంగాణ - వీపనగండ్ల

పాఠశాలలు తెరిచేలోపు పనులు పూర్తి చేయాలని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు అన్నారు . మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో మూత్రశాలలు, మినీ వాటర్ ట్యాంక్, ఎలక్ట్రిషన్ పనులను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ మండలంలో 18 పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలలుగా చేయడం ఎంపిక కావడం జరిగిందన్నారు. ఆ పాఠశాలలో నెలకొన్న మౌలిక వసతులను ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను గ్రామ మహిళా సంఘాలకు అప్పగించిందన్నారు. ఆయా పాఠశాలలో త్వరగా పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం డీఈఓ ను పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానిటరింగ్ అధికారి యుగేందర్, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డీ. కృష్ణయ్య, కాంప్లెక్స్ ప్ర ప్రధానోపాధ్యాయు లు శ్రీనివాస్ రెడ్డి, సీఆర్పీ వెంకటేష్, పాఠశాల చైర్మన్ లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

- ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసాద్



నవ తెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 2024-25 , విద్యా సంవత్సరం డిగ్రీ మొదటి సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆత్మకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు కళాశాలలో బీఏ ,బీఎస్ సీ ,బీకాం,(లైఫ్ సైన్స్) తదితర కోర్సులలో ఇంగ్లీష్ , తెలుగు మీడియంలో కోర్సులు ఉన్నాయని, అదేవిధంగా దోస్తు దరఖాస్తు చేసుకొనుటకు హెల్ప్ లైన్ కేంద్రం కళాశాల యందు కలదని, ఎవరైనా దరఖాస్తు చేయదలచిన వారు వారి ఎస్ఎస్సీ, ఇంటర్ రిజల్ట్, కులం, ఆదాయం, బోనఫెయిడ్స్, ఆధార్ కార్డు, వ ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తో ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ ఫీజు 200 ఉంటుందని, వీటితో దరఖాస్తు చేసుకోవచ్చుని ఎర్కొన్నారు. నేటి నుంచి కాలేజీల ఎంపిక నమోదు ప్రక్రియ కూడా ప్రారంభమవుతుందని, విద్యా ర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

రామన్‌పాడుకు నీటి విడుదల



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల శివారులోని రామన్‌పాడు రిజర్వాయర్ కు జూరాల ప్రాజెక్టు నుంచి తాత్కాలికంగా తాగునీటి కోసం నీటి సరఫరా కొనసాగుతున్నది. దాదాపు అర టీఎంసీడీ నీటిని కొనసాగిస్తున్నట్లు అంచనా, రామన్‌పాడు రిజర్వాయర్ నుంచి తాగునీటి కోసం ఆత్మకూరు మండలం పరిధిలోని దాదాపు 12 గ్రామాలు మెడపల్లి , మోట్లం పల్లి ,దేవరపల్లి ,గుంటీపల్లి, ఆరేపల్లి , కతే పల్లి, తూ0పల్లి, వీరరాఘవపురం, రేచింతల, వరకు వివిధ గ్రామాలకు నీటి సరఫరా కొనసాగుతున్నది. ఇటీవల నీటి నీరు తగ్గడంతో జూ రాల ప్రాజెక్టుకు కర్ణాటక నుంచి నీటిని కొంత మేరా విడుదల చేయడంతో ,అట్టి నీటిని తాగునీటి కోసం జూరాల ప్రాజెక్టు నుంచి రామన్నపాడు రిజర్వాయర్‌కు తాత్కాలికంగా తాగునీటి కోసం అధికారులు నీటిని విడుదల చేయడం జరిగింది.

కళ్యాణలక్ష్మి సరే ..
తొలం బంగారు ఏమైంది..?

- బీఆర్ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు, మాజీ కౌన్సిలర్, నందిమల్ల శారద



నవ తెలంగాణ - వనపర్తి

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కళ్యాణలక్ష్మి కోసం 725 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు అట్టహాసంగా ప్రకటించి మహిళలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తోందని, తులం బంగారం ఏమైందని నందిమల్ల శారద ప్రశ్నించారు. కేసీ.ఆర్ ఇచ్చిన పథకాలకు మించి ఇస్తామని హామీ ఇచ్చి ఓట్లు దండుకుని అవే పథకాలను యధావిధిగా అమలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. మీరు ఇచ్చిన మాటప్రకారం కళ్యాణలక్ష్మితో పాటు తొలం బంగారు ఏమైందని ప్రశ్నించారు. మహిళలకు రూ. 2500 రూపాయలు ఇస్తామని,అర్హులైన మహిళలకు స్కూటీలు ఇస్తామని,మహిళలకు కేసీఆర్ కిట్టు పథకాన్ని కొనసాగిస్తామని, గ్యాస్ సబ్సిడీ ఇస్తామని, స్వయం ఉపాధి కింద సబ్సిడీ ఋణాలు ఇస్తామని చెప్పి మోసం చేసిందని అన్నారు. ఇప్పుడు ప్రధానంగా కళ్యాణ లక్ష్మితో పాటు తొలం బంగారం ఇస్తామని కోత పెట్టడం అన్యాయమని అన్నారు. ఇప్పటికైనా మహిళలు చైతన్యంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని అన్నారు.

కెనాల్ మరమ్మతులు చేపట్టాలి

- రైతుల విన్నపం



నవ తెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలో జూరాల ప్రాజెక్టు నుంచి ప్రవహించే డీ6 కెనాల్ మండల పరిధిలో దాదాపు 9 గ్రామాల గుండా పయనించి 12 కిలోమీటర్లు ప్రవాహం కొనసాగుతుంది. దాదాపు 9 గ్రామాలు జూరాల, గుంటిపల్లి, మోట్లంపల్లి , మేడేపల్లి,తిప్పడం పల్లి, ఆరేపల్లి ,కతేపల్లి, వీరరాఘుపురం రేచింతల వరకు దాదాపు 12 కిలోమీటర్లు ఇటీ కెనాల్ వెళుతుంది. ఈ కెనాల్ పక్కన రైతులు దాదాపు 12, వేల ఎకరాల విస్తీరంలో వరి పంటను ఎక్కువగా పండిస్తారు. ఈ కెనాల్ కు అక్కడక్కడ రంధ్రాలు పడడం, కాలువకు అడ్డురాళ్లు వేయడంతో చివరి ఆయకట్టు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నరు. చివరి ఆయాకట్టు రైతులకు నీరు అందించే విధంగా మరమ్మతలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

కెనాల్ మరమ్మతులు చేపట్టాలి..



మా గ్రామం దగ్గర కెనాల్ పుర్తిగా దృశమైనది. దీంతో నీరు వృధాగా వెళుతున్నాయి. మరమ్మతులు చేపట్టాలి.

- బీ.మాసన్న , గుంటుపల్లి.

పిల్ల కాలువలు ధ్వంసమైనవి..



మా గ్రామ గుండా పోయే వి6 కెనాల్ పక్కన కల కింది పొలాలకు వెళ్లే పిల్లకా లువలు, కల్వర్టులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. దీంతో పంట పొలాలకు నీరందడం లేదు. అట్టి పిల్ల కాలువలను మరమ్మతులు చేపట్టాలి.

- బీడీ శ్రీనివాసులు, మోట్లం పల్లి.

మరమ్మతులు చేపట్టాలి..



ఆరేపల్లి గ్రామం నుంచిపై డీ6 కెనాల్‌కు 206 అనుబంధ కెనాల్ మైసమ్మకుంటకు వెళ్లే అనుబంధ కాలువ ధ్వంసమైంది.మైనర్ రిపేర్ చేయవలసిన అవసరం ఉంది.

- బీ డీ శ్రీనివాస్ రెడ్డి ,కత్తేపల్లి.

"చివరి ఆయకట్టుకు నీరందించాలి."



జూరాల ప్రాజెక్టు నుంచి వచ్చే డీ6కేనాలు రేచింతల చివరి గ్రామానికి నీరు రావడం లేదు. ఎందుకంటే పైభాగాన గల రైతులు కాలువలకు రాళ్ల అడ్డుపెట్టడం. కాలువ అక్కడక్కడ ధ్వంసం కావడంతో చివరి ఆయకట్టుకు రావడం లేదు. అధికారులు చొరవ తీసుకొని చివరి ఆయు కట్ట వరకు నీరందించేందుకు చొరవ తీసుకోవాలి.

- బీ లక్ష్మణరావు, రేచింతల.

"ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతారు"

డీ6 కెనాల్ విషయంలో మరమ్మతులు చేయడం, నిర్వహణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడతారని నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు."

పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య

- సుందరయ్య స్ఫూర్తితో నూతన రాజకీయ సంస్కృతి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం డీ జబ్బార్
- ఘనంగా సుందరయ్య వర్ధంతి వేడుకలు



వనపర్తిలో..



అమరచింతలో..

నవతెలంగాణ -వనపర్తి

సుందరయ్య స్ఫూర్తితో నూతన రాజకీయ సంస్కృతి ప్రారంభమైందని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం డీ జబ్బార్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.డీ జబ్బార్ మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య అలగానిపాడు గ్రామంలో భూస్వామి కుటుంబంలో జన్మించి కుటుంబ సభ్యులు తన పేరును పుట్టుకతో సుందర రామ్ రెడ్డి పేరు పెడితే పుచ్చలపల్లి సుందరయ్యగా మార్చుకున్నా మహా మేధావి అన్నారు. 16 సంవత్సరాలు ఉన్న తన అక్కను 42 సంవత్సరాలు వున్నా వ్యక్తికి ఇచ్చి పెళ్లి చేయడానికి వారి కుటుంబసభ్యులు నిర్ణయిస్తే చిన్న వయసులోనే వ్యతిరేకించారన్నారు. అయినా పెళ్లి జరిగిపోయిందన్నారు. తర్వాత వారి తానే ఉండి పై చదువును కొనసా గించాడన్నారు. వారి బావ సుందరయ్య లాగా చదవాలని చెప్పేవారు వాలా తమ్ముడు విషయం లో కలతలు రావటం ద్వారా దూరంగా వున్నారన్నారు. పై చదువుల కోసం వెళ్లిన్న దగ్గర పుస్తకలను చరిత్రలు చాలా చదివే వారిని గుర్తు చేశారు. సుందరయ్య గ్రామంలో కుల వివక్ష లేకుండా గ్రామ మొత్తాన్ని సహపంక్తి భోజనాలు పెట్టి, అందరి కలిసి తినా లన్నారు. కుల వర్గం తేడాలు లేకుండా ఉండాలని సుందరయ్య అనుకుంటే వారి బంధువులు అంటరాని వారికి మనతో సమానంగా కూర్చో బెండతావా అంటూ భోజనం మొత్తం పశువుల కాలక్రింద వేసి తొక్కించారని గుర్తు చేశారు. సుందరయ్య అప్పుడు నిరాహార దీక్షకు ఐదు రోజులు కూర్చున్నారన్నారు. ఎవరైతే అన్నం పారబోశా వాలే మళ్ళీ వారికీ భోజనం వండిపేటరని గుర్తు చేశారు. ప్రజలను చైతన్యం చేసి ప్రజా ఉద్యమాలు నడిపిన వ్యక్తి ఇందిర గాంధీ ప్రధానమంత్రి గా వున్నప్పుడు ఆమె దగ్గరకి వెళ్లి సుందరయ్య కలుస్తారంట అని ఆమెతో చెప్పారని, వెంటనే ఆమె ఓకే ఇప్పుడైనా కలవమని చెప్పిందన్నారు. అక్కడ ఉండి అడిగింది కూడా సుందరయ్య ఆమె తన ని కూర్చో బెట్టి మర్యాదలు చేసి మాట్లాడారని గుర్తు చేశారు. కామ్రేడ్స్ సుందరయ్య పార్లమెంటు ఎన్నికైన తర్వాత సైకిల్ మీదనే పార్లమెంటుకు వెళ్లి ప్రజా సమస్యలపై మొదట ప్రతిపక్ష నాయకుడుగా పార్లమెంటులో మాట్లాడే వ్యక్తి అన్నారు. తన జీవిత భాగ్యస్వామి అయినా లీలా సుందరయ్యను పెళ్లికి ముందే పిల్లలు కాకుండా ఆపరేషన్ చేయించుకోవాలని చెప్పి పెళ్లి చేసుకుని పేద ప్రజలే నా పిల్లలు అనుకు న్నారన్నారు. ప్రతి ఒక్క తల్లి పిల్లలతో అమ్మ అని అనిపిం చుకోవాలి అనుకుంటుందని, కానీ ప్రజలనే పిల్లలుగా భావించిన త్యాగమూర్తి లీలా సుందరయ్య అన్నారు. పేదల భూమి పంచడం కోసం కుటుంబ పరంగా వచ్చిన ఆస్తిని పేదలకు పంచారన్నారు. కామ్రేడ్ సుందరయ్య ఆదర్శ జీవితం గడిపాడని, దక్షిణ భారతదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు పార్టీని విస్తరించడంలో ఎంతో కృషి చేశారని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో ముందు ఉండి నిజాం నవాబుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నడిపాడన్నారు. కావున సిపిఎం పార్టీ కార్యకర్తల సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సెక్రటేరియట్ మెంబర్ బాల్ రెడ్డి, ఏ లక్ష్మి, కృష్ణయ్య, దేవేందర్, ఉమా, సాయిలీల, సువర్ణ, కవిత, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమిస్తాం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.డీ. జబ్బార్, కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 39 వ వర్ధంతి సభను సీపీఐ(ఎం) వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.డీ. జబ్బార్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో జబ్బార్, పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ పేదల పక్షపాతి, కార్మిక,కర్షక ఉద్యమ నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. సమాజం పట్ల అతనికి ఉన్న ప్రేమ వర్ణించలేనిదని, పిల్లలు పుడితే స్వార్థం ఏర్పడుతుంది అని కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకొని సమాజం కోసం చివరి శ్వాస వరకు పోరాడిన మహనీయులని అన్నారు. అగ్రవర్ణాలలో పుట్టి పేరు చివరన రెడ్డి అనే పదాన్ని తొలగించుకొని కుల మతాలకతీతంగా, సమ సమాజ స్థాపనకు కృషి చేశారని , ఆనాటి కాలంలోనే సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారని, కిరాణం కొట్టు పెట్టి లాభాలు లేకుండా పేద ప్రజలకు సరుకులు అందించారని, పార్లమెంటుకు సైతం సైకిల్ మీద వెళుతూ తన నిరాడంబరతను చాటుకున్న మహనీయులని అన్నారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టి భూస్వామ్య వ్యవస్థనే రద్దు చేయాలని పోరాడిన యోధుడన్నారు. కుటుంబం నుంచి తనకు సంక్రమించిన ఆస్తిని సైతం పేదలకు పంచిన గొప్ప వ్యక్తి అని, ఆయన సేవలను కొనియాడారు. కూలి సంఘాలు ఏర్పాటు చేసి, కనీస వేతనాల కోసం, రైతులకు గిట్టుబాటు ధర కోసం పోరాడారని, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అనేకమంది పేదలను ఏకం చేసి, పోరాడిన వీరుడని అన్నారు. సుందరయ్య నిరంతరం పేదల పక్షపాతిగా తన జీవితాన్ని త్యాగం చేశారని, నేటి సమాజంలో ఎదురవుతున్న ప్రజా సమస్యలపై పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమించాలని ఆయన అడుగుజాడల్లో నడవవలసిన అవసరం ఉందని, అతను సమాజానికే ఆదర్శవంతంగా ఉన్నారని సుందరయ్య సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గంధం మదన్ జి గట్టయ్య జి బాలస్వామి నందిమల్ల రాములు పరమేశ్వర చారి బిసన్న తదితరులు పాల్గొన్నారు.

పానగల్ : పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాల సాధన కోసం ప్రతిఒక్కరూ పనిచేయాలని వనపర్తి జిల్లా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తెల్లగాల్లపల్లి తండా మాజీ సర్పంచ్ శాంతమ్మ ప్రజలకు పిలుపునిచ్చారు పాన్గల్ మండలం తెల్ల రాళ్లపల్లి తండాలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని గిరిజనులు ఘనంగా నిర్వహించారు ముందుగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటాని పూలమల్లతో సత్కరించి కార్యకర్తలు మహిళా సంఘం నాయకురాలు కార్మికులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వర్ధంతి సభ బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్య నాయక్ మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య పీడిత ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ భూమి , భుక్తి ముక్తి కోసం పోరాటం చేస్తూ దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ మాసిస్టు నిర్మించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. దున్నే వాడికి భూమి కావాలని తెలంగాణ సాయుధ పోరాటంలో పది లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంపిణీ చేసిన ఘనత పుచ్చలపల్లి సుందరయ్యదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. దళితులు, గిరిజనులు, సామాజిక ప్రజల కోసం తనకున్న భూమిని పేద ప్రజలకు పంపిణీ చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు చిట్టెమ్మ సిపిఎం నాయకులు బాబు నాయక్ రాజు నాయక్ కృష్ణా నాయక్ గిరిజన సంఘం నాయకులు సోమ్లా నాయక్ లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. రేమద్దులలో సీపీఐ(ఎం) గ్రామ కమిటీ ఆధ్వర్యంలో 39 వర్ధంతి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు భగత్ జి వెంకటయ్య కే వెంకటయ్య కాజా భాస్కర్ కోదండరాములు ఆర్ నిరంజన్ చంద్రశేఖర్ నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అమరచింత: దివంగత నేత పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు కార్యకర్తలు అందరూ ముందుకు నడవాలని సీపీఐ(ఎం) పార్టీ మండల నాయకులు బీ. వెంకటేష్, ఆర్. ఎస్. రమేష్‌లు పిలుపునిచ్చారు. ఆదివారం అమరచింత మండల కేంద్రంలోని పాత బస్టాండు సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం ముందు పుచ్చలపల్లి సుందరయ్య 39 వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ సమాజంలో ఉన్న కుల వివక్షత పై ఉద్యమాలు నడిపి సమస్యలను పరిష్కారం చేసిన మహా నాయకుడు అని ఆయన సేవలను కొనియాడారు. ఆనాడు ప్రజలను చైతన్యం చేసి ప్రజా ఉద్యమాలలో ముందుకు నడిపి ప్రజా సమస్యలను పరిష్కారం చేసిన నాయకుడని పేర్కొన్నారు. కామ్రేడ్ సుందరయ్య సాదాసీదా వ్యక్తి అని పార్లమెంటు కు సైకిల్ మీదనే వెళ్లి ప్రజాసమస్యలపై గళం విప్పి ప్రతిపక్ష నాయకుడిగా ఎదిగిన మహా మనిషి అని కొనియాడారు. దక్షిణ భారతదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు పార్టీని విస్తరించడంలో ఎంతో కృషి చేసి పార్టీని బలోపేతం చేసిన వ్యక్తి అని కొనియాడా రు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ముందు ఉండి నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసిన కమ్యూనిస్టు నాయకుడని సుందరయ్య ఆశయాలకై కార్యకర్తలు అందరూ చైతన్యమై ప్రజా సమస్యలపై ముందుంది పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు బుచ్చన్న, శ్యాంసుందర్, సుజ్ఞానం, తిరుమల శ్రీను, వెంకటేష్, రాఘవేందర్, శేఖర్, అంజి తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం : రైతాంగ సాయుధ పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఐఎం మండల కార్యదర్శి వెంకట్ రాములు అన్నారు. మదనాపురం మండల కేంద్రంలో ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడారు. ఆడంబరాలకు ఆర్భాటాలకు దూరంగా ఉంటూ దాదాపు ఆరు దశాబ్దాలకు పైగా రాజకీయ జీవితాన్ని గడిపిన మహోన్నత వ్యక్తి సుందరయ్య అని అన్నారు. కమ్యునిస్టు గాంధీగా కుల వ్యవస్థను నిరసించారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘాన్ని మొట్టమొదట ఏర్పాటు చేసి కూలీలు,దళితుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన మహనీయుడు అని కొనియాడారు.అందరం ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తూ నడవాలని పిలుపునిచ్చారు.అనంతరం ప్రజా నాట్య మండలి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ పుచ్చలపల్లి సుందరయ్యపై పాటను పాడి వివరించారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు కోటకొండ చెన్నయ్య చిరంజీవి, హమాలీ సంఘం నాయకులు నాగరాజు, మన్యం, గోపాల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండల కేంద్రంతో పాటు గోపాల్దిన్నె బొల్లారం సంగి నేని పల్లి, గోవర్ధనగిరి గ్రామాలలో సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కృష్ణయ్య, మహబూబ్ బాషా, మురళి మండల నాయకులు మౌలాలీ, బాల గౌడ్, వి కృష్ణయ్య, ఆశన్న, సీహెచ్ వెంకటయ్య, నిరంజన్, శేఖర్ రెడ్డి రవి ప్రసాద్ , ఖాజా హుస్సేన్, ఎం వెంకటస్వామి , ఈశ్వర్, నాగరాజు తిరుపతయ్య ,శివ ,వెంకటస్వామి, ముత్యాలు, రాముడు, రామకృష్ణ, వెంకటేశ్వర గౌడ్, నవీన్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



మదనాపురంలో..



పానగల్‌లో..



వీపనగండ్లలో..



కార్మికుల పోరాట ఫలితమే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు

- సంఘటితంగా పోరాడితేనే చట్టాలు అమలు
- భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పీ.ఆంజనేయులు



నవ తెలంగాణ - వనపర్తి

కార్మికుల పోరాట ఫలితమే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు జరిగిందని, ప్రతి కార్మికుడు సంఘటితంగా పోరాడితేనే చట్టాలు అమలవుతాయని సీఐటీయూ వనపర్తి జిల్లా కార్యదర్శి, తెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పుట్ట ఆంజనేయులు అన్నారు. పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామం భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం(సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో వెంకట్రాములు అధ్యక్షతన పామిరెడ్డిపల్లిలో ఆది వారం సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసం గించారు. భవన నిర్మాణ ఇతర నిర్మాణ కార్మికులు సుదీర్ఘకాలం పోరాడి, వామపక్షాల అండతో 1996 కేంద్ర చట్టం సాధించుకున్నామన్నారు. 2008లో ఆంధ్రప్రదేశ్లో అమల్లోకి వచ్చిందని అన్నారు. 1998లో వెల్ఫేర్ బోర్డు సెస్సు చట్టం వచ్చిందని, రాష్ట్రాలలో సంక్షేమ బోర్డులు ఏర్పడ్డాయన్నారు. నాటినుండి భవన ఇతర నిర్మాణ కార్మికులకు 110 రూపాయలు చెల్లించి గుర్తింపు కార్డు ప్రభుత్వం నుండి తీసుకుంటే ప్రమాదవశాత్తు మరణించిన కార్మికునికి ఆరు లక్షల ముప్పై వేలు, సహజ మరణానికి లక్ష ముప్పై వేలు, కాన్పులకు ముప్పై వేలు,పెళ్లిళ్లకు వివాహ కానుక ముప్పై వేలు చెల్లిస్తున్నారని చెప్పారు. ఈ హెల్ప్ వెల్ఫేర్ బోర్డు సహాయం పెంచాలని ,ప్రమాదవశాత్తు మరణిస్తే పది లక్షలు ఇవ్వాలన్నారు. సహజ మరణానికి ఐదు లక్షలు, వివాహ కానుక మూడు లక్షలు, కాన్పులకు లక్ష రూపాయలు ఇవ్వాలన్నారు. 60 ఏళ్ల దాటిన ప్రతి భవన ఇతర నిర్మాణ కార్మికునికి రూ.6000 పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలో వెల్ఫేర్ బోర్డులో రూ.68 వేల కోట్ల రూపాయలు నిధులు ఉన్నాయని, ఆ నిధులను ప్రైవేటు బీమా సంస్థలకు దోచిపెట్టేలా చట్టాలను మార్పులు చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి రూ. 3000 కోట్లు జమ అయ్యాయని, అందులో రూ. వెయ్యి కోట్లు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అక్రమంగా దారి మళ్ళిం చారన్నారు. ఆ డబ్బులను తిరిగి సంక్షేమ బోర్డులో జమ చేయాలని డిమాండ్ చేశారు. వివిధ నిర్మాణాల్లో వాడుతున్న ముడి సరుకులు సిమెంటు ,సీకులు, ఇటుక, ఇసుక తదితర సరుకుల ధరలు తగ్గించాలని వాటిపై జీఎస్టీ పన్ను తొలగించాలని కోరారు. పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ కు వెంటనే నిధులు విడుదల చేయాలన్నారు. సంవత్సరాల తరబడి క్లెయిమ్స్ పెండింగ్లో ఉంటున్నాయని కార్మిక శాఖ అధికారులు నిర్లక్ష్యాన్ని వీడాలన్నారు. పైరవీకారులు డబ్బులు ఇచ్చిన వాళ్ళకి సంక్షేమ పథకాలను అమలు చేయడం అన్యాయమని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి తెలంగాణకు రావలసిన వాటా ధనం రూ.450 కోట్లు బ్యాంకుల్లో ములుగుతున్నాయని , వాటిని వెంటనే సంక్షేమ బోర్డులకు జమ చేయాలని కోరారు. ఈ సభలో సంఘం గౌరవాధ్యక్షులుగా పుట్ట ఆంజనేయులు, అధ్యక్షులు పి. వెంకట్ రాములు, ఉపాధ్యక్షులు కే మల్లయ్య ,ప్రధాన కార్యదర్శి జీ. బాబు, సహాయ కార్యదర్శి కావలి ఆంజనేయులు, కోశాధికారి గట్టు రాములు, కమిటీ సభ్యులుగా పెద్దబూధి తిరుపతయ్య, పానుగంటి ఆంజనేయులు ను నూతన కమిటీ నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సభలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నందిమల్ల రాములు కార్మిక పాటలు పాడి చైతన్యపరిచారు.

బీమాను ప్రవేశపెట్టిన బీఆర్ఎస్

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవ తెలంగాణ - వనపర్తి

కార్యకర్తల సంక్షేమం కోసం బీమా ప్రవేశపెట్టిన మొట్టమొదటి పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి మండలం కాశింనగర్ గ్రామానికి చెందిన బీశం.సతీష్ ఇటీవల మరణించారు. సతీష్ గ్రామంలో క్రియాశీల నాయకునిగా ఉండి బీ.ఆర్.ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేశారని, అతని మరణం పార్టీకి తీరని లోటని నిరంజన్ రెడ్డి అన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పార్టీ ద్వారా వచ్చిన కార్యకర్తల బీమా రూ. 2లక్షల చెక్‌ను ఆయన భార్య బీసం. భానుప్రియకు అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంబడి జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,గొర్రెల పెంపకం దారుల మాజీ అధ్యక్షులు కురుమూర్తి యాదవ్,సింగిల్ విండో ప్రెసిడెంట్ రఘు వర్ధన్ రెడ్డి,మాధవ్ రెడ్డి,నరేష్, దేవర్ల.నరసింహ,జాత్రూ నాయక్,సంపత్ కుమార్, శంకర్ నాయక్, చాంధాపూర్, కురుమూర్తి, చిట్యాల. రాము,గ్రామ నాయకులు రాము,మహేష్,తిరుపతి, మోతిలాల్, గోవిందు,చందు నాయక్, నరసింహ, వెంకటయ్య, నీలేష్, నాను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

డోలారోహణంలో.. కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్గకాడి కృష్ణయ్య మనుమరాలు డోలారోహణ వేడుకలకు ఆదివారం ఆపార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వ దించి కృష్ణయ్య కూతురు అల్లుడు మమతరాకేష్ ను పలుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ కార్యదర్శి ఖాజా మైనద్దిన్,నాయకులు అంజనేయులు,పల్లెపాగకురుమూర్తి,వెంకటేష్,బాలయ్య, విజయ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
సోమవారం | మే 20, 2024 | www.navatelangana.com



విజయవంతమైన రక్తదాన శిబిరం

నవతెలంగాణ - నాగర్‌కర్నూల్ రూరల్

నందమూరి తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్టీఆర్ అభిమానుల తరపున పాలమూరు బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో స్థానిక లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తిరుమన్ దాస్, రాజేష్ గౌడ్‌లు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేసి ఎన్టీఆర్ సేవలను జిల్లా వ్యాప్తంగా విస్తృతం చేస్తామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే అందరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అభిమానులు కుమార్, కార్తీక్, గిరి, డప్పు రవి, బాలరాజు అభిమానులు పాల్గొన్నారు.

పేదలకు సేవ చేయడమే లక్ష్యం

- కాంగ్రెస్ మండల నాయకులు



నవతెలంగాణ - ఊరుకొండ

పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి, ఊరుకొండపేట మాజీ సర్పంచ్ అనితనాగోజీలు ముందుకు సాగుతున్నారని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఊరుకొండపేట గ్రామానికి చెందిన ముర్తుజా(మున్నభాయ్) అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమణి రవీందర్ గౌడ్ ద్వారా విషయం తెలుసుకున్న ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవులు.. మాజీ సర్పంచ్‌లు తలసాని అనిల్ రెడ్డి అనితనాగోజీలు వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షణ సహాయం కోసం అనిల్ రెడ్డి రూ.5వేలు, అనితనాగోజి రూ.5వేలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమణి రవీందర్ గౌడ్ రూ.2వేలు మొత్తం రూ.12వేల బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బుచ్చమ్మ పాపయ్య గౌడ్, మాజీ వార్డు సభ్యులు అజహర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ఆరిఫ్, అఖిల్, అక్రమ్, కాటామోని జంగయ్య, తాళ్ల రాములు, కప్పర నర్సింహా, కప్పర వెంకటయ్య, రమేష్, మల్లేష్, క్రిష్ణ, మాసుమ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు రామకృష్ణ ఎంపిక



నవతెలంగాణ - అచ్చంపేట

పట్టణంలోని ఎంఎస్ఎన్ ఎక్సలెంట్ గ్రామర్ హై స్కూల్ విద్యార్థి ఆర్.రామకృష్ణ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 6, 7 తేదీలలో కల్వకుర్తి పట్టణంలో సీబీఎం కళాశాలలో జిల్లాస్థాయి పోటీలు నిర్వహించారు. విద్యార్థి ఆర్.రామకృష్ణ అండర్-10 విభాగం 100 మీటర్ పరుగు పందెంలో మొదటి స్థానంలో వచ్చారు. రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. ఆదివారం పాఠశాల చైర్మన్ సీఎం రెడ్డి, మన్సూర్ ఖాన్‌లు విద్యార్థి అభినందిం చారు. కార్యక్రమంలో పీఈటీ సైదులు, రాజేందర్, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

209 బస్తాల నల్ల బెల్లం పట్టివేత



నవతెలంగాణ - అచ్చంపేట

రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ హైదరాబాద్ బీ-టీమ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రదీప్ రావు ఆధ్వర్యంలో ఆదివారం రూట్‌వాచ్ నిర్వహిస్తుండగా లింగాల మండలం శాయిన్‌పేట్‌లో డీసీఎం వాహనంలో 209 బస్తాల నల్లబెల్లం తరలిస్తుండగా ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. డీసీఎంను స్వాధీనం చేసుకున్నారు. జూలూరి ప్రసాద్, వెంకటస్వామి అనే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. విచారణ నిమిత్తం తెలకపల్లి ఎక్సైజ్ పోలీసులకు కేసును అప్పగించారు. కార్యక్రమంలో రమణయ్య సీఐ, బాలరాజు ఎస్ఐ, సి.జనార్దన్, కానిస్టేబుల్ అరుణ్, యాదగిరి, శంకర్, కృష్ణ, ముజాఫర్ ఉన్నారు.

ఘనంగా ఆచార్య కృపానందం సంస్మరణ సభ



నవతెలంగాణ - నాగర్‌కర్నూల్ రూరల్

జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ కాలనిలో ఆచార్య పెరికె కృపానందం (తండ్రి గెరాహడ్) 29వ సంస్మరణ సభను పెద్ద కుమారుడు పెరికె ప్రతాప్ రాయ్ (సీనియర్ న్యాయవాది) ఇంటి ఆవరణలో ఘనంగా నిర్వహిం చారు. తమ తండ్రి ఆచార్య కృపానందం, నీతి నిజాయితీ, నిరాడంబరత గల వ్యక్తిని, ఇబ్బందుల్లో ఉన్న తోటి వారికి సహాయ పడితే దేవుడు తమకు ఏదో రూపంలో మేలు చేస్తారను పవిత్ర బైబిల్ గ్రంథం మాటలను నమ్మి, ఆ భక్తి సేవాభావంను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని తపన పడే గొప్ప మనసు గలవారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కృపానందం కోడలు పెరికె కవిత, మనవరాలు వర్షారాయ్ ఇతర బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

పిడుగు పాటుకు పాడి ఆవు, మూడు మేకలు మృతి

నవతెలంగాణ - వంగూరు



మండలంలోని నిజాంబాద్ గ్రామానికి చెందిన రైతు రుమాల లింగమయ్య పిడుగుపాటుకు గురై పాడి ఆవు, మూడు మేకలు మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్నది.

కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగానే తన వ్యవసాయ పొలంలో మేపుతుండగా ఆదివారం సాయంత్రం 4గంటలకు పిడుగుపాటుకు గురై ప్రమాదవ శాత్తు జరిగిందని తెలిపారు. సుమారుగా పాడిఆవు విలువ రూ.70 వేలు, మూడు మేకల విలువ రూ.36వేలు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

పూర్వ విద్యార్థుల ఘన సమ్మేళనం



నవతెలంగాణ - నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూలు జిల్లాలోని జాతీయ ఉన్నత పాఠశాల (నేషనల్ హై స్కూల్)లో 1989-90 పదో తరగతి చదివిన (35ఏండ్ల) పూర్వ విద్యార్థుల కలయికను ఆదివారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని మైత్రి ఫంక్షన్ హాల్‌లో వినూ త్నంగా నిర్వహించారు. తమ బ్యాచ్‌కు సంబంధించిన ఐదుగురు విద్యార్థులు మృతి చెందడంతో వారి ఆత్మకు శాంతి చేకూరుటకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. పలువురు విద్యార్థులు సభా వేదికగా తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమ బ్యాచ్‌లోని ఇద్దరికీ ప్రస్తుతం అనారోగ్యంగా ఉన్నందున వారికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. రాబోయే కాలంలో కూడా వారి కుటుంబాలకు మద్దతుగా నిలిచి ఆర్థిక సహాయం అందించుటకు సిద్ధంగా ఉంటామని పూర్వ విద్యార్థులు అభయమిచ్చారు. పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఆట, పాటల పోటీలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని డి.ప్రభాకర్, రవికుమార్, సురేందర్, పరమేశ్వర్, రమేష్ గౌడ్, జి.సత్యం, సురేష్, నూరు మొహమ్మద్, అమిత్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య ఆశయాలను కొనసాగిస్తాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు

నవతెలంగాణ - కందనూలు

భూమి కోసం, భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం జరిగిన సాయుధ రైతాంగ పోరాట ఉద్యమ సారధి పుచ్చలపల్లి సుందరయ్య అని ఆయన ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు. ఆదివారం సుందరయ్య 39వ వర్ధంతిని జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరయ్య కమ్యూనిస్టు నాయకుడే కాక సామాజిక ఉద్యమాల రథసారదన్నారు. కుల వివక్షతకు దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించిన మహోన్నతుడు సుందరయ్య అన్నారు. సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించి పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచడంలో కీలక పాత్ర పోషించారన్నారు. తన పేరులో రెడ్డి అని ఉంటే దళితులు బహుజనులు ఎక్కడ దూరం అవుతారోనని రెడ్డి పదాన్ని తొలగించుకున్నాడన్నారు. సామాజిక ప్రజా పోరాటాలను ఉధృతం చేసినప్పుడే సుందరయ్యకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందికొండ గీత, మండల కార్యదర్శి అశోక్, నాయకులు పొదిలా రామయ్య, నాయకులు సత్యనారాయణ, నరసింహ, రహీం, వెంకటేష్ పాల్గొన్నారు.

అచ్చంపేట : పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ప్రజా సమస్యలపైన పోరాటాలు కొనసాగిస్తామని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.దేశ నాయక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సింగారంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ముందుగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్.మల్లేష్, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బొల్లు చిన్నయ్య, చిన్న అంజనేయ, అంతయ్య, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలకపల్లి : భవిష్యత్ తరాలకు ఆదర్శం పుచ్చలపల్లి సుందరయ్య అందించిన సిద్ధాంతాలని నాగర్‌కర్నూల్ జిల్లా సీపీఐ(ఎం) కార్యవర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) గోపాస్ లక్ష్మణ్, హమాలీ సంఘం, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



కందనూలులో..

కొల్లాపూర్ రూరల్ : దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు పార్టీ నిర్మాత నమ్మిన ఆశయం సిద్ధాంతం కోసం చివరిదాకా కమ్యూనిస్టు పార్టీలో కొనసాగిన నిస్వార్థపరుడు నిరాడంబరుడని, తన ఆస్తి మొత్తం ప్రజల కోసం కమ్యూనిస్టు పార్టీ కోసం అంకితం చేసిన గొప్ప వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శివవర్మ అన్నారు. ఆదివారం కొల్లాపూర్ మండల కేంద్రంలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల నాయకులు ఎండి.సలీం, ఎం.మధు, జల్లాపురం సురేందర్, బత్తిని రాజు, కార్తీక్, టి.సత్యం, టీ.బిచ్చన్న, శివ, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

బల్మూరు : పుచ్చలపల్లి సుందరయ్య ఉన్నతమైన కుటుంబంలో జన్మించి పేద ప్రజల కోసం కుల మతాల అతీతంగా ప్రజలను చైతన్యం చేసి ప్రజా పోరాటాలు నిర్వహించిన గొప్ప నాయకుడు సుందరయ్య అని మండల కార్యదర్శి శంకర్ నాయక్ కొనియాడారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పుచ్చులపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల నాయకులు లాల్ మహమ్మద్, ఆంజనేయులు, బాబర్, మాసయ్య, మధు, శ్రీరామ్, బాలు, భాస్కర్, రఫీ, ఉన్నారు.



అచ్చంపేటలో..

పెద్దకొత్తపల్లి : అలుపెరుగని పోరాటయోధుడు పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధన కోసం కార్మిక, కర్షక, రైతాంగ పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఆదివారం సుందరయ్య 39వ వర్ధంతి సభ నిర్వహించి, మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీఐటీయూ జెండాను జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు ఆవిష్కరించారు. అనంతరం సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి దశరథం, మండల కార్యదర్శి బాలస్వామి, ఐకేపీ వీఓఏల సంఘం జిల్లా నాయకులు వెంకటయ్య, హమాలి నాయకులు రాముడు, ఈశ్వర్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎదురపల్లి రవి, మద్దిలేటి, మల్లయ్య, ఎల్లమ్మ, గౌరమ్మ, శమీరా బేగం, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : ప్రజల మనిషి పుచ్చలపల్లి సుందరయ్య జీవితం అందరికీ ఆదర్శం కావాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో సుందరయ్య 36వ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య, పరుశరాములు, శ్రీనివాసులు, బాలయ్య, కిషోర్, యూటీఎఫ్ నాయకులు నెహ్రూ ప్రసాద్, వెంకటేశ్వర్లు, వెంకటయ్య, జన విజ్ఞాన వేదిక నాయకులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



బల్మూరులో..

పెంట్లవెల్లి : మండలంలో ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్, మండల నాయకులు ఎస్.హనుమంతు, ఎల్లగౌడ్, తిమ్మస్వామి, బాలస్వామి, సులిగిరి లక్ష్మయ్య, రామకృష్ణ, ఖలీల్, ఆశ వర్కర్స్ జిల్లా యూనియన్ నాయకులు శివలీల, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్టెమ్మ, శ్రీనివాసులు, మహేష్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : మండల పరిధిలోని కంసానిపల్లిలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో భారత కమ్యునిస్టు ఉద్యమ నిర్మాత, ఉత్తమ పార్లమెంటేరియన్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి చింతల నాగరాజు, పార్టీ శాఖ కార్యదర్శి మాచర్ల కిష్టయ్య పార్టీ సభ్యులు కుందేటి వెంకటయ్య, ఆలూరి రాములు, నిరంజన్, లక్మయ్య, పార్టీ సానుభూతి పారులు, శ్రీను, గెలవయ్య రాజు తదతరులు పాల్గొన్నారు.



ఉప్పునుంతలలో..



కొల్లాపూర్ రూరల్‌లో..



పెద్దకొత్తపల్లిలో..



పెంట్లవెల్లిలో..



తెలకపల్లిలో..

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తాం

- ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి

నవతెలంగాణ - కొల్లాపూర్ రూరల్

మండల పరిధిలోని సింగోటం గ్రామ పాఠశాలను ఆదివారం ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల పిల్లల కోసం ప్రభుత్వ పాఠశాలాలను మోడల్ స్కూల్ మాదిరిగా మార్చడమే లక్ష్యంగా నాణ్యమైన విద్యను అందించేందుకు శాయశక్తుల కృషి చేస్తూ యావత్ తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండల పరిధిలోని కొండూరు గ్రామంలో ఆదివారం ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్ది పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామన్నారు. యావత్ తెలంగాణలో ప్రజలు ప్రైవేట్ స్కూల్లో వైపు ఆసక్తికరంగా చూస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటే నాణ్యతలేని విద్య అని ప్రజలను కొన్ని ప్రైవేట్ సంస్థలు ప్రలోభం చేస్తున్నాయని, అవన్నీ అవస్తవాలన్నారు. పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో ఎంతో నాణ్యమైన స్వచ్ఛమైన విద్యను అందించి ఎంతో మందిని ఉన్నత శిఖరాలకు చేర్చిందన్నారు. ప్రభుత్వ పాఠశాల రూపు రేఖలను మార్చి, అన్ని వసతులను సౌకర్యాలను విద్యార్థులకు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.





బీసీల కుల గణన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

- బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్

నవతెలంగాణ - కందనూలు

జీఓ నెంబర్ 26 ప్రకావరం బీసీల కుల గణన చేపట్టిన తరువాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు దన్నోజు అరవింద్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో బీసీ సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ లెక్కలు తేల్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలన్నారు. లోక్ సభ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తుందని, బీసీ కులగణన రిజర్వేషన్‌లను పెంచకుండా ఈ నిర్ణయం తీసుకోవద్దన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో సమగ్ర కుల గణన చేపడతామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెంబర్ 26ను విడుదల చేయడంతో పాటు 150 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రస్తుతం ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ఎన్నికలకు ముందు జారీచేసిన జీవో నెంబర్ 26 ప్రకారం తక్షణమే బీసీ కుల గణన చేపట్టాలన్నారు. ఆ తర్వాతనే గ్రామపంచాయతీ, మండల, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఇప్పటికే బీసీలు ఆర్థికం గా బలంగా లేరన్న సాకుతో అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో టికెట్లు ఇవ్వలేదని రిజర్వేషన్లు పెంచకుండానే ఎన్నికలు నిర్వహిస్తే బీసీలకు తీరని నష్టం జరుగుతుందన్నారు. న్యాయపరమైన చిక్కులు ఏర్పడి శాశ్వతంగా దానికి బ్రేకులు పడే ప్రమాదముందన్నారు. ఒకటి, రెండు నెలల్లో శాస్త్రీయంగా బీసీల లెక్కలు తీసే అవకాశం ఉందని, ఆ ప్రక్రియ పూర్తయ్యే వరకు స్థానిక సంస్థల, ఊసేవద్దన్నారు. త్వరలో బీసీల కులగణన, స్థానిక సంస్థల ఎన్నికలపై మేధావులు, రిజర్వేషన్ల నిపుణులతో మేదో మతన సమావేశం నిర్వ హించి స్పష్టమైన విధానాన్ని ప్రకటిస్తామన్నారు. సమావేశంలో నవీన్, కిరణ్, కర్ణాకర్, మల్లేష్, జగదీష్, శ్రీనివాస్, మల్లేష్, రాజు, శ్రీను, వేణుగోపాల్, శ్రీకాంత్ ఉన్నారు.





కాలిపోయిన గుడిసెను పరిశీలించిన నాయకులు


నవతెలంగాణ - కొల్లాపూర్

కౌన్సిలర్, కాంగ్రెస్ నాయకులు, కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో సత్యమ్మ భర్త రామ్మూర్తికి చెందిన గుడిసె ప్రమాదవశాత్తూ ఆదివారం మంట లు వ్యాపించి కాలిపోయింది. ఈ విషయం తెలిసి కౌన్సిలర్ రాముడు యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఖాదర్ పాషా, వేణు యాదవ్ అగ్ని ప్రమాదం జరిగిన గుడిసెను పరిశీలించి బాధితురాలికి ధైర్యం చెప్పారు. మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్ళి నష్ట పరిహారం అందేలా చూస్తామని వారు బాధితురాలికి తెలిపారు.

పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య

నవతెలంగాణ - ఊరుకొండ

గత మూడు రోజుల క్రితం ఓ రైతు క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి ఆదివారం మృతి చెందిన సంఘటన ఊరుకొండ మండల పరిధిలోని జకినాలపల్లిలో చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబీకులు తెలిపిన వివ రాల ప్రకారం.. మండల పరిధిలోని జకినాలపల్లి గ్రామానికి చెందిన పోలే రామచంద్రయ్య (57) బుధవారం తన వ్యవసాయ పొలంలో తోటలకు పిచికారి చేసే క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అపస్మారక స్థితిలో ఉన్న రామచంద్రయ్యను కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా పరిస్థి తి విషమంగా ఉండడంతో ఆస్పత్రి వైద్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి రెఫర్ చేశారు. గత మూడు రోజులుగా ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు వారు తెలిపారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న పోలె రామచంద్రయ్య మృతి చెందడంతో కుటుంబ సభ్యులు పుట్టిన దుఃఖంలో ఉండి కూడా తండ్రి మరణాంతరం.. అన్ని దానాలలో కన్న నేత్ర మిన్న అని అతని కుమారులు భావించి మృతుడి కన్నులతో మరొక ప్రాణానికి చూపు ఇవ్వ డానికి ముందుకు వచ్చి ఎల్‌వి ప్రసాద్ కంటి ఆస్పత్రి వారికి నేత్రదానం చేశారు.



ఈ సందర్భంగా వారి కుంటుబానికి గ్రామ మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి, కావలి బాలరాజ్, పోలె విజేందర్, కావలి రమేష్, పోలె జంగయ్య, పోలె యాదయ్య, ఎల్‌వి.ప్రసాద్ కంటి ఆస్పత్రి సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు. మృతికి గల కారణాలు తెలియరాలేదు.

నేటి నుండి ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ- వంగూరు

నేటి నుండి వంగూరు మండలంలోని దిండి చింతపల్లిలో 28వ తేదీ వరకు అదే గ్రామానికి చెందిన ఇందుర్తి శంకర నేత్రాలయ కంటి ఆస్పత్రి చెన్నై ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని హనుమంత్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అత్యాధునిక పద్ధతిలో ఇక్కడే కంటి ఆపరేషన్ నిర్వహిస్తామన్నారు. కావున మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

పలు గ్రామాల్లో కురిసిన వర్షం



నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం పరిధిలోని పడమర దిక్కున పలు గ్రామాలలో ఆదివారం సాయంత్రం తిరుమలాపూర్, కంసానిపల్లి, జప్తి సదగోడు, మొల్గర, పెద్దాపూర్, లక్ష్మాపూర్ గ్రామాలలో మోస్తారు వర్షం కురిసింది. వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది రైతులు సాయంత్రం అర్ధగట పాటు కురిసిన వర్షానికి ఆనందం వ్యక్తం చేస్తూ వ్యవసాయ సాగుకు మొగ్గు చూపుతున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ - అచ్చంపేట

మండల పరిధిలోని శివారు తండాకు చెందిన వడ్త్య లాలూ నాయక్ చనిపోయారు. బాధిత కుటుంబానికి అదే గ్రామానికీ చెందిన గ్రామస్తులు రూ.31వేలు విరాళాలు సేకరించి ఆర్థిక సాయం అందించారు. అనంతరం వారి కుటుంబానికి మనోధైర్యాన్ని అందించారు. గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామంలో ఎవరికైనా ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా గ్రామస్తులు అందరూ ఏకతాటిపై ఆదుకుంటామని ఐక్యతకు నిదర్శనం శివారు తండా గ్రామమని వారు అన్నారు.

గ్రామీణ క్రీడాకారులను గుర్తించేందుకు కృషి

నవతెలంగాణ - కల్వకుర్తి టౌన్

గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు కృషి చేస్తున్నామని అట్లాటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వాములు అన్నారు. పట్టణ సమీపంలోని సీబీఎం కళాశాల ఆవరణలో ఆదివారం జిల్లాస్థాయి అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్‌లో హనుమకొండలో నిర్వహించే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో జిల్లా నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుంచి దాదాపు 150 మంది క్రీడాకారులు పాల్గొని తన ప్రతిభ కనబరిచారన్నారు. అథ్లెటిక్స్ క్రీడలలో వివిధ విభాగాలలో పాల్గొన్న విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని, ఈ క్రీడలలో జిల్లాస్థాయి ఎంపికైన విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి బిక్షపతి, పరుష రాముడు, శ్రీను యాదవ్, తూరాబ్, తదితరులు పాల్గొన్నారు.

24న మల్టీ స్పెషాలిటీ నూతన భవనం ప్రారంభానికి మంత్రి రాక



నవ తెలంగాణ - నారాయణపేటటౌన్

ఈనెల 24న జిల్లా కేంద్రంలో పీఎస్ సునంద మల్టీ స్పెషాలిటీ నూతన భవన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు విచ్చేస్తున్నట్లు పీఎస్ సునంద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్ శెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసాద్ శెట్టి మాట్లాడుతూ విశిష్ట అతిథులుగా నారాయణ పేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికారెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ప్రత్యేక అతిథులుగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, గుర్మిట్కల్ ఎమ్మెల్యే శరణ గౌడ లు హాజరుకానున్నట్లు తెలిపారు. నారాయణపేట మారుమూల ప్రాంతంలో ఇలాంటి గొప్ప సౌకర్యాలు ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకురావడం గొప్ప పరిణామం అని మంత్రి పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు, చుట్టుపక్కల గ్రామ ప్రజలు హాజరు కావాలని ఆయన కోరారు.

నాసిరకం విత్తనాలు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలి

- యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ శీను



గట్టు : నాసిరకం విత్తనాలు విక్రయించే వారిపై తగు చర్యలు తీసుకో వాలని జోగులాంబ గద్వాల ,యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ శీను ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. గత రెండు సంవత్సరాలుగా వర్షాలు సరిగా లేక రైతులు ఎన్నో ఇబ్బ ందులు పడుతు న్నారని పేర్కొ న్నా రు. రైతుల అమ్మాయికత్వాన్ని ఆసరగా చేసుకొని నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న పట్టించుకునే వారు కరువ య్యారని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన వర్షాలు కురియక, సరైన పంటలు పండక , నకిలీ విత్తనాలతో సరైన పంటల దిగుబడి రాక అప్పులు తీర్చలేక రైతులు వలసబాట పడుతున్న పరిస్థితి దాపురించిందని వాపోయారు. ఒకవైపు అప్పు ఇచ్చిన వాళ్ల ఫో న్లతో అప్పుతీర్చాలని బెధిరింపులకు గురిచేస్తుండడంతో పాటు అప్పు తీర్చ కపోతే ఇళ్లకు తాళాలేస్తామంటున్న పరిస్థితి పలు గ్రామాలలో చోటు చేసుకుంటున్న సందర్భాలు లేకపోలేదని వాపోయారు. ఇప్ప టికైనా నాణ్య మైన విత్తనాలు అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. నకిలీ విత్త నాలు విక్రయించే వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. .

నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం సుందరయ్య

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి
- దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతకు ఘన నివాళి



జోగులాంబ గద్వాలలో..

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల/ధరూర్

దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత నిరాడంబరతకు నిలువెత్తు సాక్ష్యం పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి అన్నారు. ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని పురస్కరించుకొని సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో , ధరూర్ మండలకేంద్రంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ నేటి తరం రాజకీయ నాయకులు సుందరయ్య జీవితాన్ని చూసి నేర్చుకోవాల్సింది చాలా ఉందని , రాజకీయ రం గంలో ఆదర్శ నేతగా సుందరయ్య నిలిచారని ప్రజాప్రతినిధిగా సైకిల్‌పై పార్లమెంటుకు వెళ్లి తన నిరాడంబరతను చాటుకున్నారని అన్నారు. 1913 సంవ త్సరం మే 1న నెల్లూరు జిల్లా అలగానిపాడు లోజన్మించిన సుందరయ్య చిన్నతనంలోనే కమ్యూనిస్టు ఉద్యమాల వైపు ఆకర్షితుడై పేదల కోసం అలుపెరగని పోరాటం చేశారని , ధనిక కుటుంబంలో పుట్టి పెరిగినా జీవితాంతం కమ్యూ నిస్టు ఆచరణతో ఉండటం ఆయన సొంతమని, ఆశ యం పై విశ్వాసంతో ఉంటూ ఎన్ని కష్టాలు వచ్చినా తట్టు కొని పేద ప్రజల కోసం నిలబడిన మహోన్నత వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. దేశంలో విప్లవ సాధనకు మార్గాన్ని వ్యూహాన్ని నిర్దేశించిన మహోత్తర తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి పోరాడిన యోధుడు సుందరయ్య అని అన్నారు. కుల, మతాలతో రాజకీయాలు చేస్తున్న నేటి సమాజంలో ప్రజాసేవకు కులం అడ్డు రాకూడదు అనే ఉద్దేశంతో సుందర రామిరెడ్డి అనే పేరును సుందరయ్యగా మార్చుకుని పేద ప్రజలతో మమేకమై పోరాటాలు నడిపిన పేదల బంధువు అని అన్నారు. రైతాంగ ఉద్యమాలు, కార్మిక ఉద్యమాలు, వ్యవసాయ కూలీలకు గిట్టుబాటు కూలి కోసం అనేక ఉద్యమాలు నడిపిన పోరాట యోధుడని పేర్కొన్నారు. 1985 మే 19వ తేదీన పుచ్చలపల్లి సుందరయ్య మరణించాడని, భౌతికంగా ఆయన లేకపోయినా ఆయన చూపిన మార్గంలో నేటితరం కమ్యూనిస్టులు సుందరయ్య ఆశయాల సాధన కోసం పేద ప్రజల విముక్తి కోసం పోరాటాలు చేయాలన్నారు. సుందరయ్యను ఆదర్శంగా తీసుకొని ఉద్యమాలు నడపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణ, ఆంజనేయులు, నరేష్, పరుశ రాముడు, బాబు, నరసింహ , ధరూర్ మండల నాయకులు నరసింహులు, గోవిందు, చిన్న గోవిందు, దేవదాసు, తిమ్మప్ప, ఆంజనేయులు, మోష, దుబ్బన్న, రంగస్వామి, మునిసిపల్ యూనియన్ జిల్లా నాయకులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ నేత పుచ్చలపల్లి సుందరయ్య ..

- సీపీఐ(ఎం)జిల్లాకమిటీ సభ్యులు వీ.వీ నరసింహ

గట్టు : దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత , ఆదర్శ నేత పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వీ.వీ నరసింహ అన్నారు. ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని పురస్కరించుకొని గట్టు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ నేటి తరం నాయకులు సుం దర య్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశంలో విప్లవ సాధనకు మార్గాన్ని వ్యూహాన్ని నిర్దేశించిన తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి పోరాడిన యోధుడు సుందరయ్య అని అన్నారు. రైతాంగ ఉద్యమాలు, కార్మిక ఉద్యమాలు, వ్యవసాయ కూలీలకు గిట్టుబాటు కూలి కోసం అనేక ఉద్యమాలు నడిపారని పేర్కొన్నారు. 1985 మే 19వ తేదీన పుచ్చలపల్లి సుందరయ్య మరణించాడని భౌతికంగా ఆయన లేకపోయినా ఆయన చూపిన మార్గంలో కమ్యూనిస్టు పార్టీల నాయకులు, కార్యకర్తలు నడవాలని పిలుపు నిచ్చారు. ఆయన ఆశయాల సాధన కోసం పోరాటాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నర్మద , సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆంజనేయులు , నాయకులు స్వామి, నర్సిములు , బాలరాముడు, గోవిందు, లక్ష్మన్న, తిమప్పలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లి : ఉండవల్లి మండలంలోని ప్రాగటూరు గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా నాయకులు సింగరాజు మద్దిలేటి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజానాట్యమండలి జిల్లా కళాకారులు పాల్గొని సుందరయ్య చరిత్రను పాటల రూపంలో ప్రజానీకానికి తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన న్యాయవాది సింగరాజు లక్ష్మణ్ మాట్లాడుతూ సుందరయ్య చూపిన సమసమాజ నిర్మాణం కోసం పాటు పడాలని, ఆయన చూపిన బాటలో నడవాలని యువతకు పిలుపునిచ్చారు. అనంతరం సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి కళాకారులు ప్రజానాట్యమండలి అధ్యక్ష కార్యదర్శులు ఆలీ అక్బర్ ఆశన్న కళాకారుడు సుంకన్న రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జీకే ఈదన్న, న్యాయవాది మధు, శాఖ కార్యదర్శి చిన్న రాయుడు, రైతు సంఘం నాయకులు నర్సింహారెడ్డి, హుస్సేన్, నాగిరెడ్డి, శివారెడ్డి, గణేష్, కిరణ్‌లు పాల్గొన్నారు.



గట్టులో..



ధరూర్‌లో..



ఉండవల్లిలో..

స్వాతంత్ర్య సమర యోధుడు.. పుచ్చలపల్లి సుందరయ్య

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ.వెంకట్రామరెడ్డి



నవ తెలంగాణ - నారాయణపేటటౌన్

స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి వేడుకలను జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ.వెంకట్రామరెడ్డి మాట్లాడుతూ భూమి కోసం.. భుక్తి కోసం.. వెట్టిచాకిరీ విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన పుచ్చలపల్లి సుందరయ్య ఎంతో సాధారణమైన జీవితం గడిపారని , ఆయన చేసిన సేవలను కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పది లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. స్వాతంత్ర్య భారత దేశంలో పార్లమెంటుకు మొదటి ప్రతిపక్ష నేత పుచ్చలపల్లి సుందరయ్య అని అన్నారు. పార్లమెంటుకు సైకిల్‌పై వెళ్లారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, బాల్ రామ్, సీపీఐ(ఎం) జిల్లానాయకులు కాశప్ప, శివకుమార్ హనుమంతు, శంకర్, నారాయణపేట పట్టణ నాయకులు కృష్ణయ్య, సత్యప్ప, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

గోతులమయంగా బీటీ రోడ్డు

- ఇబ్బందుల్లో వాహనదారులు , పాదచారులు
- పట్టించుకోని అధికారులు
- రోడ్డుకు మరమ్మతులు చేయాలని ప్రయాణికుల విజ్ఞప్తి



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని బిజ్వార్ - అవుసలోనిపల్లి గ్రామాల మధ్య గల బీటీ రోడ్డు గుంతల మయంగా మారింది. దీంతో రాకపోకలకు ఇబ్బందికరంగా ఏర్పడిందని వాహనదారులు, గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. నెలల తరబడి రోడ్డు గుంతలమయంగా మారిన పట్టించుకునే నాథుడు కరువయ్యారని వాహనదారులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నారాయణపేట పులిమామిడి , జక్లేర్ , నర్వ , ఆత్మకూర్ , అమరచింత , మక్తల్ తదితర ప్రాంతాలకు ఈ రోడ్డు గుండా ద్విచక్ర వాహనాలు, బస్సులు, ప్రైవేట్ వాహనాలు నిత్యం రాకపోకలు కొనసాగిస్తుంటాయని పేర్కొన్నారు. రోడ్డు గుంతల మయంగా మారడంతో రోడ్డుపై వాహనాలు నడపాలన్న ఇబ్బందికరంగా మారిందని, రాబోయే వర్షాకాలం మరింత ఇబ్బందికరంగా మారే అవకాశం లేకపోలేదని వాహనదారులు పేర్కొంటున్నారు. రోడ్డు గుంతల మయంగా మారడంతో వర్షపు నీరు చేరుకొని రోడ్డుపై ఉన్న గుంతలు కనిపించక వాహనాలు నడిపేటప్పుడు ఇబ్బందికరంగా మారుతుందని పేర్కొంటున్నారు. వాహనదారుల ఇబ్బందులను గుర్తించి సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని వాహనదారులు, ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి..



బిజ్వార్ - అవుసలోని పల్లి గ్రామాల మధ్య గల బీటీ రోడ్డు అధ్వా నంగా మారింది. దీంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొనే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే బీటీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి.

- బిజ్వా ర్ మహేష్ గౌడ్ ,
తెలంగాణ విద్యావంతుల వేదిక
ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయ కార్యకర్త.

నాసిరకం విత్తనాలు.. కొనుగోలు చేసి నష్టపోవద్దు

- కృష్ణ ఎస్ఐ షేక్ మహమ్మద్ నవీద్



నవ తెలంగాణ - క్రిష్ణా

రైతులు దళారుల మాట వినీ నకిలీ విత్తనాలు కోని నష్టపోవద్దని కృష్ణ మండల ఎస్సై షేక్ మహమ్మద్ నవీద్ తెలిపారు. ఆదివారం ఒక ప్రకటన ద్వారా కొన్ని సూచనలు తెలుపుతూ, వానాకాలం సాగు సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో, నకిలీ విత్తన వ్యాపారులు రైతులకు దిగుబడుల ఆశ చూపి అన్నదాతలకు నకిలీ విత్తనాలను అంటగట్టి సొమ్ము చేసుకునే దళరులపై నిఘా పెట్టాలని ఆయన తెలిపారు, మాకు తెలిసిన సమాచారం ప్రకారం వేరే గ్రామాల నుండి వచ్చి నకిలీ విత్తనా లను రైతులకు అంట పెడుతున్నారని రైతులు విత్తనాలు తీసుకునే ముందు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు, లైసెన్సులు పొందిన డీలర్ల నుంచి మాత్రమే విత్తనాలు, ఎరువులు, పురుగుల మందు కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన దానికి సంబందించి డీలర్ల సంతకంతో కూడిన రశీదు తీసుకోవాలని వివరిస్తున్నారు. ఇలాంటి వ్యక్తులు ఎవరైనా మీకు సంప్రదిస్తే పోలీసులకు సమాచారం చేరవేయాలని. కేవలం లైసెన్స్ ఫర్టిలైజర్ షాప్ ద్వారానే రసీదుతో కూడిన పత్తి విత్తనాలు కొనాల్సిందిగా ఆయన సూచించారు.

బ్రిడ్జీ నిర్మాణం పూర్తయ్యే వరకు పోరాటం ఆగదు

- అఖిల పక్ష కమిటీ తీర్మానం



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

బ్రిడ్జీ నిర్మాణం పూర్తయ్యే వరకు పోరాటం ఆగదని అఖిల పక్ష కమిటీ సభ్యులు తీర్మానించారు. ఆదివారం చాలా రోజుల నుంచి అయిజ పెద్దవాగు పై నిర్మిస్తున్న బ్రిడ్జీ నిర్మాణం పూర్తి చేయాలని కోరుతూ భవిష్యత్ కార్యాచరణ రూపొంది ంచుకోవడా నికి మరోసారి అఖిల పక్ష కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ అఖిలపక్ష కమిటీ ఆందోళన చేపట్టిన తర్వాత కరెంట్ పోల్స్ పాతడం జరిగిందని అన్నారు. అప్రోచ్ రోడ్డు పనులు చేయడానికి పూను కున్నా వేగవంతంగా పూర్తి చేయకపోతే వానాకాలంలో వచ్చే సమస్యలు దృష్టిలో పెట్టుకొని సమావేశం నిర్వహించినట్లుపేర్కొన్నారు.అధికారులు,కాం ట్రాక్టర్లపై ఒత్తిడీ తీసుకొస్తేనే పనులు జరుగు తున్నాయని అన్నారు. ఒత్తిడీ తగ్గించరాదని, కమిటీ అభిప్రాయం చేసింది. అధికారులు, స్పందించక పోవడం వల్లే అఖిలపక్ష కమిటీ ఏర్పాటైందని, ఈ అఖిలపక్ష కమిటీ ద్వారానే ప్రజల సమస్యలను పరిష్కరించుకోవడానికి కృషి చేయాలని అన్నారు. పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.అయిజ బ్రిడ్జీతో పాటు, అయిజలో డిగ్రీ కళాశాల, రెవెన్యూ డివిజన్ కోసం కృషి చేయాలని కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా పులికల్ రోడ్డు నిర్మాణంకు పోరాడాలని అఖిల పక్ష కమిటీ తీర్మానించింది.

తీర్మానాలు..

వచ్చే ఆదివారం 26న ఫంక్షన్ హాల్లో పెద్ద ఎత్తున సమావేశం, అయిజ మండల అఖిల పక్ష కమిటీ, పట్టణ కమిటీ ఎన్నిక, తర్వాత గ్రామ కమిటీలు వేయాలని తీర్మానం.

వర్షానికి రోడ్డుపైకి చేరిన మట్టి

- అదుపుతప్పుతున్న వాహనాలు
- ప్రమాదాల బారిన వాహనదారులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వర్షపు నీటితో కొట్టుకొచ్చిన మట్టి రోడ్డుపైనే నిలుస్తోంది. దీంతో వాహనాలు అదుపుతప్పి కింద పడి పలు ప్రమాదాలకు గురవుతున్నట్లు వాహన దారులు వాపోతున్నారు. ఇంత జరుగుతున్న మున్సి పల్ అధికారులు పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాల కారణంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌక్ నుంచి ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లే దారి..కృష్ణవేణి చౌక్ నుం చి నది అగ్రహారంకు వెళ్లే దారి వర్షాల కారణ ంగా మట్టి రోడ్డుపైకి వచ్చి చేరుతోంది. దీంతో వర్షం బంద్‌అయిన తర్వాత వర్షపు నీటితో రోడ్డుపైకి వచ్చి చేరిన మట్టి కారణంగా ద్విచక్రవాహనాలు బురద మట్టికి అదుపుతప్పి కిందపడి పోవాల్సివస్తుం దని వాహన ఛోదకులు వాపోతున్నారు. మున్సిపల్ అధి కారులు ఈ విషయంపై చర్యలు చేపట్టి వాహన దా రులకు పాదాచారులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా నీటిని క్లియర్ చేసి మట్టిని రోడ్డుపై నుంచి తొలగించాలని ద్విచక్రవాహనదారులు, పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ స్మారక దినం



నవతెలంగాణ - కందనూలు

అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ స్మారక దినంను పురస్కరించుకొని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ నారాయణస్వామి ఆధ్వర్యంలో హెచ్ఐవీ సోకి మరణించిన వారికి ఘనంగా నివాళులర్పించారు. ప్రజలకు ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తూ, నేటి యువతీ యువకులు హెచ్ఐవీ బారిన పడకుండా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైఆర్‌జీ కేర్ వై ఎల్డబ్ల్యూఎస్ జోనల్ 1 సూపర్వైజర్ రామకృష్ణ, ఎంపీడీవో పీఎంసాయికుమార్, డీఐజీ రవికుమార్, ఎం ఆర్ డి ఎస్ పిఎం విజయలక్ష్మి, ఏఎన్ఎం లు ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.



నియోజకవర్గ అధ్యక్షుడిగా పులికల్ శశి వర్మ తేజ

అయిజ : గద్వాల్ జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్ ఆధ్వర్యంలో అయిజ మండలం పులికల్ గ్రామానికి చెందిన టి శశివర్మతేజని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అలంపూర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా ఆదివారం అయిజ పట్టణంలో స్థానిక అర్ అండ్ బీ గెస్ట్ హౌజ్ పక్కన గ్రౌండ్ లో జరిగిన సమావేశంలో ప్రకటించారు. మండలచ, గ్రామ కమిటీలు ,సంఘంలోని బలోపేతానికి డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆలోచనలను ప్రతి విద్యార్థి దృష్టికి తీసుకెళ్లాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాచర్ల ప్రకాష్ .మోజేష్ . మరియు పులికాల్ అల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షుడు అశోక్ , యం. యువరాజ్ పి.అనిల్ పాల్గొన్నారు.

వివాహవేడుకల్లో.. బాసు హనుమంతు నాయుడు



గట్టు : మండలంలో బోయలగుడ్డం, సిందనూరు గ్రామాల్లో జరిగిన పలు వివాహ వేడుకల్లో గట్టు మండల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు బాసు హనుమంతు నాయుడు పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సామేలు, నాయకులు కిష్టప్ప, నూర్ భాషా, బాసు గోపాల్, డీ ఆర్ రాజు, డేవిడ్, రాజు,యేబు, ఎడ్విన్, శాంతప్ప, బెంజిమాన్ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీరు కలుషితం



నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో 167వ జాతీయ రహదారి పక్కన పెద్ద చెరువు నీళ్ల , భగీరథ పైప్లైన్ గేటువాల్ ఏర్పాటు చేసిన దానిపై, పైకప్పు ఏర్పాటు చేయకపోవడంతో కురిసిన వర్షపు నీటికి ఆకుపచ్చగా మారుతున్నాయి. మిషన్ భగీరథ వాటర్ పైపులైన్ ద్వారా ప్రజలకు సరఫరా అవుతున్నాయి. నీటిలో , కప్పలు ,క్రిమీ కీటకాలు,. చనిపోయి దుర్వాసన వెదజల్లుతోంది. నీళ్ల నిల్వ ఉండడం, అధికారుల నిర్లక్ష్యంతో నీరు కలుషితమవుతోంది. ఆ నీటిని తాగడం ద్వారా ప్రజలు వివిధ రోగాల బారిన పడే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్పందించి భగీరథ పైపులోని గేటు వాల్ పై పైకప్పు ఏర్పాటు చేయాలని, పెద్ద చెరువు నీటిని కాలువల ద్వారా పెద్ద రోట్నాల వరకు మళ్లించి , నీరు కలుషితం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

జింకును కాపాడిన యువకులు

నవతెలంగాణ - క్రిష్ణా

మండలంలోని కున్సీ గ్రామ శివారులోని వాగులో ఇరుక్కుపోయి చిక్కుకున్న జింకను ఆదివారం యువకులు కాపాడారు.గ్రామ శివారులో కాలువలో నీరు తాగడానికి పోయి బురుదలో ఇరుక్కుపోయి నానా తంటాలు పడుతున్నా జింకను అటువైపు వెళ్తున్న గ్రామ యువకులు మ్యకాల్ రా ము, బస్వరాజు చూసి, కాలువలో దిగి చాకచక్యంగా ఎంతో కష్టపడి మూగజీవి జింకను బయటికి తీశారు. అనంతరం ఆ జింకను అడవి లోకి వదిలిపెట్టారు. దీంతో యువకులను గ్రామస్తులు అభినందించారు. వాగులో ఇరుక్కుపోయి చిక్కుకున్న జింకను యువ కులు కాపాడడంతో ప్రశంసలు అందుకున్నారు.